



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 14 ఆగష్టు 2025


# నువ్వా...నేనా...?

-మారేపల్లిలో రాజకీయం ముదురుతోంది ఉనికిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ముమ్మర వ్యూహాలు
-రెండు పర్యాయాల సర్పంచ్ విజేత వెంకటేశం గౌడ్ మళ్లీ రేసులోనే
-ఎంపీటీసీ నుంచి ఎంపీపీ వరకు ఎదిగిన మనోజ్ రెడ్డి విజయగాధ
-గతంలో ప్రభుత్వం తమదే అయినా బీఆర్ఎస్‌కి కాంగ్రెస్ అడ్డుగోడ




**కొండాపూర్ మేజర్ న్యూస్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేడి ఇప్పటికే కొండాపూర్ మండలంలోని మారేపల్లి

మిగతా 2 లో..

## నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు

# నిలిపి వేయాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లా పరిధిలోని చిన్నకోడూరు మండలం లో ఈ నెల 12 న రాత్రి కురిసిన వర్షాలు రోడ్లపై నీరు చేరిన పలు ప్రాంతాలను జిల్లా

మిగతా 2 లో..

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం

# అక్రమ రవాణా పై అవగాహన

## నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమము

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మహిళా శిశు వికాలంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై బుధవారం నాడు భారతీయ సంకేతిక విజ్ఞాన సంస్థ( ఐఐటి) హైదరాబాద్, కంది, సంగారెడ్డి జిల్లా



మిగతా 2 లో..

## అవినీతి మకాంపై

# రికార్డుల పరిశీలన

**సంగారెడ్డి, ఆగస్టు 13:మేజర్ న్యూస్.**

అవినీతి అడ్డాగా మారిందన్న ఆరోపణలతో వార్తల్లోకి వచ్చిన సంగారెడ్డి దేవాదాయ శాఖ

మిగతా 2 లో..


సూర్య
www.suryaa.com
అవినీతి అడ్డాగా మారిన
దేవాదాయ శాఖ కార్యాలయం

**సూర్య కథనానికి స్పందన**

## భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## కలెక్టర్ పి. ప్రావిణ్య

**సంగారెడ్డి, ఆగస్టు 13 (ప్రతినిధి మేజర్ న్యూ స్):**



2 లో..

## కాంగ్రెస్,బీజేపీలకు రైతుల

# ఉసురు తగులుతుంది

-ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరత పై నోరు మెదపడం లేదు
-స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బిజేపీ లకు తగిన గుణపాఠం చెపుతారు
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

యూరియా కోసం రైతులు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించా యని వారికి రైతుల ఉసురు

మిగతా 2 లో..

## పశువులకు వ్యాధి

# నిరోధక టీకాలు



2 లో..

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా పై అవగాహన

(మొదటి పేజీ తరువాయి..)

యందు ఐటిఐ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరఫరా ముఠాలు ప్రధానంగా విద్యార్థుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరఫరా చేస్తున్నారని. విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. బి.చంద్ర శేఖర్ ఐ.ఏ.యస్. అడిషనల్ కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లా లో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ను అరికట్టేందుకు మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థల మరియు విశ్వవిద్యాలయాలలో "యాంటి డ్రగ్ కమిటీలు" ఏర్పాటు చేసుకోవాలని ఏదేని అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా యంత్రాంగానికి తెలియపర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లా యే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. కె.లలితా కుమారి, జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము "మిషన్ పరివర్తన" కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" హెల్ప్ లైన్ నెం. 14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము యందు సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి , .బి.చంద్ర శేఖర్, ఐ.ఏ.యస్. అడిషనల్ కలెక్టర్ (యల్.బి.) , సత్తయ్య, డిప్యూటి సుపరింటేన్డెంట్ అఫ్ పోలిసు అధికారి , కే.లలిత కుమారి, జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ , నవీన్ చంద్ర, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి మొఘల్ ఖాసిం బేగ్, జిల్లా యువ జన క్రీడల శాఖ అధికారి , వెంకటే, రిజిస్ట్రార్, ఐటిఐ హైదరాబాదు ప్రశాంత్ కుమార్, డీన్, విద్యార్థుల విభాగము ఐటిఐ హైదరాబాదు , మనోహర్ రెడ్డి, డి.యస్.ఓ. జిల్లా మెడికల్ హెల్త్ శాఖ మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు**

**పశువులకు 45,000 ముద్ద చర్మవ్యాధి టీకాలు అందుబాటులో**

**పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు, వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయి**

**పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చర్యలు తీసుకోండి:**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం చిలిపి చెడు మండలం బండ పోతంగల్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పశు వైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూగజీవాలకు వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 1,42,000 పశువులకు సంబంధించి బ్లూ టంగ్ వాక్సినేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, ముద్ద చర్మవ్యాధి 45,000 టీకా అందుబాటులో ఉంచుకొని ఈ వ్యాక్సినేషన్ సంబంధించి 80% కార్యక్రమం పూర్తి చేశామని చెప్పారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. అనంతరం పాల ఉత్పత్తిని పెంచే మినరల్ మిక్చర్, క్యాల్షియం ప్యాకెట్స్ పశుగ్రాస విత్తనాలు కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య, నర్సాపూర్ ఏడి జనార్ధన్ చిట్కుల్ పశు వైద్యాధికారి వినోద్ ఇతర వైద్యాధికారులు ప్రియాంక, గీతా మాధురి, రైతులు పాల్గొన్నారు

# నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపి వేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ హైమావతి బుధవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలోని బ్రాహ్మణ చెరువు మత్తడి దూకుతూ నీరు లో లెవెల్ వంతెన పై నుండి వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు తెలిపారు. స్థానిక అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని సూచించారు. రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్ లో పూర్తిగా నీట మునిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు పూర్తిగా వెళ్లే వరకు రాకపోకలు నిలిపివేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా బీటీ రోడ్ వెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండలంలోని చౌదారం, మేడిపల్లి గ్రామంలోని పలు పురాతన వంతెనలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రానున్న రెండు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. వంతెనల వద్ద నీటిమట్టం స్థాయిలను తరచూ మానిటర్ చేయాలన్నారు. అధిక వర్షాలు కురిసినప్పుడు శనిగరం రిజర్వాయర్ పూర్తిగా నిండి మండలంలోని చేర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో శనిగరం రిజర్వాయర్ యొక్క బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతాన్ని పరిశీలించారు. గ్రామస్తులు ప్రతి సంవత్సరం చెరువు నుండి పలు నివాసాలు పూర్తిగా ముంపునకు గురవుతాయని దానితోపాటు పక్కన గ్రామంలోకి పాములు, ఇతర జీవులు వస్తుంటాయని కలెక్టర్ కు తెలిపారు. వరద ప్రభావానికి గురవుతున్న బాధిత కుటుంబాలకు గ్రామంలోని సురక్షిత 25 మందికి ఇంటి స్థలాలను ప్రభుత్వం అందించిందని వారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించాలని కోరారు.

# అవినీతి మకాంపై రికార్డుల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయం మంగళవారం కిక్కిరిసిపోయింది. రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ స్వయంగా హాజరై రికార్డులను ఒకదాని తర్వాత ఒకటి జాగ్రత్తగా పరిశీలించారు. ఫైళ్ళు, పత్రాలపై సవివరంగా పరిశీలన అనంతరం రాష్ట్ర దేవాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు నివేదికను పంపించినట్లు ఆయన వెల్లడించారు. ప్రాథమికంగా కొన్ని పత్రాలలో అనుమానాస్పద అంశాలు ఉన్నట్టు తెలిసింది. తుది నివేదిక వెలువడిన తరువాత లోపాలు తేలితే సంబంధిత సూపరింటెండెంట్‌పై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దర్యాప్తుతో శాఖలో వణుకు పుట్టింది. జిల్లాలో ఎక్కడైనా ఎండోమెంట్కు సంబంధించిన దేవాలయాల హుండీలు శాఖకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఉంటేనే వారి సమక్షంలో హుండీ లెక్కించడం జరగాలన్నారు. సొంత నిర్ణయాలు తీసుకుంటే చర్యలు తప్పు వినయ్ హెచ్చరించారు.

# నువ్వా...నేనా..?

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామంలో చెలరేగింది. సర్పంచ్, ఎంపీటీసీ పీఠాలను ఏ కుర్చీ వదులుకోకుండా తమ పట్టు చాటుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పావులు కదుపుతున్నారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు, కాంగ్రెస్ ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు వారు ముమ్మర వ్యూహాలతో ముందుకెళ్తున్నారు. గత రెండు పర్యాయాలు సర్పంచ్‌గా కాంగ్రెస్ నేత వెంకటేశం గౌడ్ విజయగాధ రాశారు. అవకాశమొస్తే మరోసారి గెలుపు యాత్ర కొనసాగించాలని ఆయన దృఢనిశ్చయంతో ఉన్నారు. ఎంపీటీసీ స్థానం రెండు సార్లు విభిన్న కుల రిజర్వేషన్లతో ప్రజాభిమానాన్ని సంపాదించింది. ఒకసారి ఎస్టీ రిజర్వ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించగా, మరొకసారి జెనరల్ *టులో పట్లోళ్ల మనోజ్ రెడ్డి పోటీ చేసి, హోరాహోరీ పోరులో గెలిచి నేరుగా ఎంపీపీ కుర్చీని అధిరోహించారు. మారేపల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న పట్టు . గ్రామ పెద్దలు, మేధావులు, యువత మద్దతు, అంతేకాకుండా ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం పెద్ద అదనపు శక్తి. గడచిన బీఆర్ఎస్ పాలనా కాలంలో కూడా కాంగ్రెస్ సర్పంచ్, ఎంపీటీసీ పీఠాలను గెలుచుకుంది. ఇప్పుడేమో బీఆర్ఎస్ కూడా తాము అడ్డుకోలేని శక్తిగా కాంగ్రెస్ ఎదగకుండా ప్రతీ ఓటు కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. అయినా, మారేపల్లిలో ప్రజా గుండెల్లో వేర్లు వేసుకున్న కాంగ్రెస్ పట్టు బీఆర్ఎస్ ప్రయత్నాలను తిప్పికొడుతుందా? లేక ఈసారి రాజకీయ గాలులు మారతాయా? అన్నది ఎన్నికల రోజు వరకు ఉత్కంఠ

# భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండండి:

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలంటూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్తో కలిసి జహీరాబాద్ బూచినెల్లి రహదారి బ్రిడ్జ్, నారింజ వాగు వరద ముప్పు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందించిన మ్యాప్ ద్వారా నారింజ వాగు పరివాహక ప్రాంతం, వరద ఉధృతి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. వాగు దగ్గరికి ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. నదులు, వాగులు, చెరువులు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్దకు వెళ్లరాదని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితులు తప్ప ప్రయాణాలు మానుకోవాలని, విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా రహదారుల్లో ఎక్కడైనా అడ్డంకులు, ప్రమాదాలు తలెత్తితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం 08455-276155 నంబర్‌ను ప్రజలు సంప్రదించవచ్చని సూచించారు. తదనంతరం కలెక్టర్ బూచినెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, గ్రామంలోని గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాం రెడ్డి, తహసీల్దార్ దశరథ్, నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుంది

(మొదటి పేజీ తరువాయి..)

తగులుతుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో ఎరువుల కోసం క్యూలో బారులు తీరిన రైతులను చూసి, వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి, 8 మంది బీజేపీ ఎంపీ లు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడం లో విఫలం అయ్యారనీ, ఎరువుల కొరత పై నోరు మెదపడం లేదని, రైతుల ఉసురు ఉట్టిగా పోదని అన్నారు. నాలుగు రోజుల నుండి వ్యవసాయ పనులు వృధా చేసుకొని రైతులు పడిగాపులుకాస్తున్నారని, రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీ కి పోయాడు కానీ ఎరువుల కొరత తీర్చలేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి రేవంత్ రెడ్డి కి తిట్లు ఎక్కువ, పని తక్కువ అని అన్నాడని, ఆయన కు తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు ఎరువులు ఎట్లా వచ్చాయి, ఇప్పుడు ఎట్లా రావు అని రైతులు సూటిగా అడుగుతున్నారన్నారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేసారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదని, అగ్రికల్చర్ అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. తమ హయాంలో గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా, హమాలీ, ట్రాన్స్ పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామం లోనే ఎరువులు అందివామని అన్నారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతుల పై 500 రూ. అదనపు భారం వేయడమే అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు లక్కరసు ప్రభాకర్ వర్మ, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఏర్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి

## అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి అదనపు కలెక్టర్ నగేష్ నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను పెద్ద ఎత్తున నిర్వహణ. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళ శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ ను అదనపు కలెక్టర్ నగేష్ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి గా ప్రతి ఒక్కరూ అవ్వాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు శక్తివంచన లేకుండా పోరాడాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, మైనారిటీ జామల నాయక్ , సిడిపిఓ హేమ భార్గవి, అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ సిబ్బంది నతానియల్ లేట్. శాంతి కుమారి కూతురు అమూల్య వివాహం కీర్తి కుమార్ తో బుధవారం మెదక్ సీఎస్ఐ చర్చిలో జరిగింది. అదేవిధంగా మెదక్ పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు సాప. పాపయ్య శేఖమ్మ కుమారుడు శ్రావణ్ వివాహం శ్రావణి తో మెదక్ పట్టణంలోని న్యూ భారత్ ఫంక్షన్లో జరిగింది. ఈ వివాహాలకు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇఫ్కో మాజీ డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వీరితోపాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు. ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల. గాయత్రి, ఆర్కే. శ్రీనివాస్, మెదక్ హవెలి ఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, కిష్టయ్య, ప్రభు రెడ్డి, మోచి. కిషన్, జుబర్ అహ్మద్,శ్రీధర్ రెడ్డి,కిరణ్, భువన్, అరుణ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నేరవేర్చాలనే ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లను నిర్మిస్తున్న సందర్భంగా బుధవారం ఇందిరమ్మ ఇండ్లపై హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్. పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూసుకోవాలని అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాన్ని బట్టి బిల్లులను వారి అకౌంట్ లలో జమాచెయాలనీ కొన్ని గ్రామాలలో మొదటి విడుతలో ఇల్లు మంజూరు అయినా చిన్న చిన్న సమస్యల వలన టెక్నీకల్ సమస్య వలన కొన్ని ఇండ్ల నిర్మాణానికి ఆటాంకం ఏర్పడుతుందని అలంటి వాటిని వెంటనే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతి రావు, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, హౌసింగ్ డిఈ సతీష్ తివారి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, వంశీ, తదితరులు హౌసింగ్ అధికారులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట, న్యాయవాది సంగన్న మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జిల్లా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం, నషా ముక్త్ భారత్ అభియాన్ సంయుక్త అవగాహన కార్యక్రమం, అలాగే అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల, సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా టౌన్ సి ఐ రమేష్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల ప్రమాదాలపై విశదీకరించారు. యువత చదువుపై దృష్టి పెట్టి, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర వహించాలని, ఈ దిశగా అందరూ ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, హెల్త్ సూపర్వైజర్ విష్ణు, షి టీం సభ్యులు, కానిస్టేబుల్స్, విశాల, ఉమేర మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ల

# పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పరిశీలించిన పోలీస్ కమీషనర్..... అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పోలీస్ కమీషనర్ అనురాధ బుధవారం రోజున పరిశీలించారు. రాబోవు రెండు రోజులు వర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ అధికారులతో కలిసి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్ రహిత సమాజం అందరి బాధ్యత

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



డ్రగ్ గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమిషనర్ అనురాధ సూచించారు. నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ అధికారులతో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ నియంత్రణ గురించి పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని అన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు కలిగి ఉన్న సేవించిన అలాంటి వ్యక్తులకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్1908, లేదా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, రాజేష్, సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, వెంకటేశ్వరరావు, అలీషా శ్యామల, కార్యాలయ సిబ్బంది, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్, ఎంపీడీవో హరి నందన్ రావు తెలిపారు. బుధవారం నాడు మండలంలోని సింగూరు ప్రాజెక్టు పరివాహక ప్రాంతం, మునిపల్లి చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల కారణంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం అందించాలని సూచించారు. వారి వెంట ఎంపీ ఓ అండాలమ్మ తదితరులు ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పోలీస్ కమీషనర్...... అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్....**

వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ అనురాధ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, హుస్నాబాద్ నుండి వరంగల్ వెళ్లే రహదారిపై ప్రజలను అప్రమత్తం చేయాలని హుస్నాబాద్ పోలీసులకు సూచించారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, చెట్లు చెట్ల కొమ్మలు, కట్టెలు, స్టాపర్స్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్తింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని అన్నారు. విద్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.



# ప్రతి విద్యార్థి పుట్టినరోజున మొక్కను నాటాలి



**గజ్వేల్ కుకునూరువల్లి,మేజర్ న్యూస్**

ప్రతి విద్యార్థి పుట్టినరోజున జ్ఞాపకార్థం మొక్కలను నాటడం వలన పర్యావరణం పట్ల అవగాహన పెరుగుతుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థితో కలిసి ఉపాధ్యాయులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుట్టినరోజున మొక్క నాటడం వలన పర్యావరణ పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ సంవత్సరం నుండి ప్రతి విద్యార్థి పుట్టినరోజు మొక్క నాటే సంప్రదాయాన్ని ప్రారంభించాము.జీవితంలో ప్రకృతికి చేసిన అందమైన కానుకగా నిలుస్తుంది.రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, వర్షాలు కురవడం,చల్లని వాతావరణాన్ని అందించడమే కాకుండా,ప్రతి పుట్టినరోజును చిరస్మరణీయంగా మార్చుతుంది. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కళ్యాణి ఉపాధ్యాయులు రేఖ,కల్పన, సాధన,అంగన్వాడి ఉపాధ్యాయులు రమ,రాజేశ్వరి పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దేవాలయ ఉత్సవానికి హాజరైన యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పట్టణ పరిధిలోని, మాధవపురి హిల్స్ కాలనీలో, శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం, ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమీన్పూర్ పట్టణ ప్రజలపై పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాయి అని ఆయన అన్నారు.దేవాలయ అభివృద్ధికి మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సంపూర్ణ సహకారం ఎప్పుడూ, ఎల్లవేళలా అందిస్తున్నారని ఆయన తెలిపారు. పోచమ్మ తల్లి వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అన్న ప్రసాదం స్వీకరించారు, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత పాండురంగారెడ్డి, తుమ్మల ప్రసన్న ప్రతాపరెడ్డి, మహదేవ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల సహాయక చర్యలు.....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్....**



దూళ్మిట్ట మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు కుంటలు నిండి దూళ్మిట్ట, లింగాపూర్, వాగులు చెక్ డ్యాములు మత్తడులు పోస్తున్నాయి. కూటిగల్ నల్లచెరువులోకి భారీగా నీరు చేరుకుంది. లింగాపూర్, దూళ్మిట్ట, చెక్ డ్యాములు మత్తడులు పోస్తుండడంతో మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అలీ, దూళ్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్, చెక్ డ్యాం లను పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. చెక్ డ్యాం మత్తడి నుండి దాటకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను అడ్డుగా పెట్టించారు. కురిసిన భారీ వర్షంతో గ్రామాలలో మొక్కజొన్న వరి పత్తి పంటలు నీట మునిగాయి. బైరాన్ పల్లి గ్రామంలో హై స్కూల్ వద్ద రోడ్డుపై చెట్టు విరిగి పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఎస్సై షేక్ మహబూబ్ అలీ గ్రామస్తులతో కలిసి చెట్టును తొలగించారు. వాగులు అలుగులు పారడంతో వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాలలో కురిసే వర్షాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో దూళ్మిట్ట తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుసూదన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి

**మద్దూరు/మేజర్ న్యూస్....**



డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలాలని అన్నారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలు సేవించడం వలన చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోతున్నారని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, వాగుల పరిశీలన.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**

ఈరోజు, ఎంపీడీవో అంజయ్య, ఎమ్మార్వో చంద్రశేఖర్ కలిసి వట్టిపల్లి మండలంలో ,వివిధ గ్రామాలలో గల చెరువులను, వాగులను పరిశీలించడానికి వెళ్ళినారు . జంగయ్య వాగు కెరూర్, అంశానిపల్లి చెరువు గౌతాపూర్, పోతుల బొగుడ బోధరవాగు, మొదలగు చెరువులను వాగులను, ముందు జాగ్రత్తగా ,నీటి ప్రవాహాన్ని పరిశీలించినారు .ఈ పరిశీలనలో ఎంపీడీవో అంజయ్య, ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎంపీ ఒ నసిరుద్దీన్, ఎస్సై లవ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# హక్కులకై పోరాడుదాం

## తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్




**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల: ఈనెల 2 తేదీ నుండి 18 వ తేది వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో భాగంగా ఈరోజు చేర్యాల పట్టణం లో అమరుల యాదిలో చైతన్య యాత్ర బైక్ ర్యాలీ స్దానిక గాంధీ చౌరస్తా నుండి చుంచనకోట క్రాస్ రోడ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివ్వాలర్పించిన అనంతరం KGKS\ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దీరాములు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ, కల్లు గీత కార్మిక సంఘంలో ఉంటూ హక్కుల కోసం పోరాటం చేసిన కి:శే:- చేర్యాల పట్టణానికి చెందిన కల్లు గీత అమరవీరులు అంబటి సత్యనారాయణ, గుడాల చంద్రయ్య, మేరిండ్ల శ్రీనివాస్ తదితర నాయ కులకు నివాళర్పించారు,వారి చేసిన కృషి మరువలేనిదని, అలాగే హక్కుల కోసం పోరాటం చేసి అమరులైన వారందరికీ జోహార్లు తెలుపుతూ, రాష్ట్ర నాయకులు బొమ్మగాని ధర్మభిక్షం,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టీఎష్ల ఏర్పాటు, చెట్టుపై గీత కార్మికునికే హక్కు,ఎక్స్ గ్రేషియా, పెన్షన్ తదితర సదుపాయాలు సాధించుకున్నట్టు వివరించారు,కల్లుగీత వృత్తిపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్, కోకో-కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ. 4 వేలకు,ఎక్స్ గ్రేషియా రూ. 10లక్షలకు పెంచాలని,సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి అందులో తాటి, ఈత, కజ్జూర చెట్లు నాటి నీటి వసతి కల్పించాలని,జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. చేర్యాల పట్టణం,చేర్యాల రూరల్ మద్దూరు ,కొమురవెల్లి,దుల్మిట్ట మండలాలలో వృత్తి చేసే గీత కార్మికులందరిక సేఫ్టీ కిట్లు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు,ఈ బైక్ ర్యాలీ లో KGKS పట్టణ నాయకులు పచ్చిమడ్ల వెంకటయ్య,KGKS పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఏలికట్టే రాము, బూడిద చందు, నాయకులు బుడిగే శ్రీనివాసు,పోతుగంటి ప్రసాద్, గుడాల రాజయ్య, శ్రీనివాస్, సత్తయ్య, శ్రీహరి, గొట్టిపర్తి రాజు, ఐలయ్య, నర్సింలు, క్రిష్ణ మూర్తి, బాల్ రాజు, బాను చందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను అవసరం మేరకే వినియోగించాలి

## రాజగోపాలపేట ఎస్ఐ వివేక్

**మేజర్ న్యూస్, నంగునూరు: -**

సోషల్ మీడియాను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని,చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలు చేయవద్దని రాజగోపాలపేట ఎస్సై వివేక్ విద్యార్థులకు సూచించారు. రాజగోపాలపేట లోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు బుధవారం మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవ్ టీజింగ్, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు ఎవరూ వివరాలు ఎప్పుడు కూడా అడగరని చెప్పారు. బ్యాంకు ఖాతా తీసుకున్నప్పుడే ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఐడి ప్రూఫ్ తీసుకొని అకౌంట్ ఇస్తారని తెలిపారు. తరువాత వారు ఆ వివరాలు అడగరని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలతో పాటు, సోషల్ మీడియా పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాల నుండి రక్షణ పొందే విధానంపై అవగాహన కల్పించారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళలు పిల్లల రక్షణ చట్టాలను వివరించారు. మహిళలను ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గోవర్ధన్, అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుళ్ళు రజని, లక్ష్మీనారాయణ. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత..

## అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి, ఆగస్టు 13: మేజర్ న్యూస్.**

పట్టణ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యమే తమకు ప్రథమ ప్రాధాన్యత అని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. చంద్రశేఖర్, ఐఏఎస్ స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ కోసం సబ్బులు, ఆయిల్, బెల్లం, టవల్, రెయిన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డీవైఈఈ రఘు, మేనేజర్ సూర్యప్రకాశ్, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్, ఆంబోజి, శానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ లేని దేశం.... మన అందరి లక్ష్యం!

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

## డ్రగ్స్ రహిత సమాజం కోసం... కమిషనర్ ప్రతిజ్ఞ..



అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం , కమిషనర్ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయంలోని, వివిధ శాఖల అధికారులతో,సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల, నిర్మూలనలో ప్రజల భాగ్యస్వామ్యం అవసరం. తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... మత్తు పదార్థాలు జీవితాన్ని మంచుతాయి, జాగ్రత్తగా ఉండండి. మాదకద్రవ్యాలకు, ఎప్పుడూ దూరంగా ఉండాలి అని ఆమె తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, డ్రగ్స్ అమ్మకం కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని, సంబంధిత అధికారులకు తెలియజేస్తానని తెలిపారు. మదకద్రవ్యాల విక్రయం, వినియోగం, రవాణా వంటి కార్యకలాపాలలో ఎప్పుడూ పాల్గొనవద్దు అంటూ ఆమె కోరారు. మాదకద్రవ్యాల ప్రలోభాలకు లొంగకుండా ఇతరులను, కూడా దాని వైపు వెళ్లకుండా, జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు. డ్రగ్స్ కు,బానిసలుగా కావద్దు అంటూ కమిషనర్ జ్యోతి రెడ్డి అన్నారు. ముఖ్యంగా యువత, చెడుదారుల్లో వెళ్లకుండా,డ్రగ్స్ బారిన పడకుండా, తన ఆరోగ్యం కాపాడుకొని, ఉన్నత చదువులు, చదువుకొని,మంచి ఉద్యోగాలు సాధించాలి అని,ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్లన వాగులు వంకలు పొంగిపొర్లుతున్నందున ప్రమాదకరంగా ఉన్న రాయికోడ్ మండలంలోని యూసుఫ్ పూర్, మరియు కుస్నూర్ గ్రామాలకు వెళ్లే రోడ్లను వరద ఉధృతి తగ్గేత వరకు బుధవారం నుండి తాత్కాలికంగా మూసివేసి రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు, అలాగే భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవ్వరుకుడా పొంగిపొర్లుతున్న వాగులో నుండి దాటేందుకు ప్రయత్నించి ప్రాణాలమీదకు తెచుకోవద్దని, అలాగే ఎవరుకూడా పాడుబడిన ఇళ్లల్లో,బిల్డింగ్ లలో ఉండకూడదని,కరెంటు స్తంభాలను ముట్టుకోకూడదని, సహాయం కొరకుసంబంధిత పోలీసులకు గాని 87126 61852 లేదా 100 నెంబర్ కు కాల్ చేసి తెలపాలని మరోమారు ప్రజలకు ఎస్సై సూచించారు.ల

## గ్రామాల్లో ముందస్తు చర్యలు

### గ్రామాల్లో పర్యటించిన తహసీల్దార్, ఎంపీడీవో



**మేజర్ న్యూస్, నంగునూరు: -**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని మోయ తుమ్మెద వాగు పరివాహక గ్రామాలైన ఖాత, ఘనపురం, అక్కెనపల్లి గ్రామాల్లో బుధవారం తహసీల్దార్ జి.సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. వాగు పరివాహక ప్రాంతాల్లో ఉండే రైతులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని చెప్పారు. ప్రయాణీకులు, స్థానికులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరదా కోసమో, సెల్ఫీల కోసమో వాగులోకి దిగరాదని హెచ్చరించారు. వర్షాల వల్ల పంట నష్టం, ఆస్తి నష్టం వాటిల్లితే సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ సరిత కోరారు. అనంతరం అక్కెనపల్లి వద్ద చెరువును పరిశీలించి, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబాలను వెంటనే ఖాళీ చేసి అందుబాటులో ఉన్న రైతు వేదికలో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లింగం, జూనియర్ అసిస్టెంట్ మహేందర్ తదితరులు ఉన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యల్లో నిమగ్నమయ్యారు. పలు వార్డులలో రోడ్డు సమీపంలోని మురుగు కాలువల వద్ద దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ వేయించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పనుల్లో భారీగా అవకతవకలు

**రూ..92 వేల 4 వందల 28 రికవరీ**
**15 వ సామాజిక తనిఖీలో తెలిన లెక్క**
**జిల్లా అధికారుల విచారణలో జంకు తిన్న ఫీల్ అసిస్టెంట్లు ఏపీఓ, టీఏలు, ఈసీ**



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో ఐకెపి భవనంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై చేపట్టిన 15 వ విడత సామాజిక ప్రజా వేదిక మంగళవారం నాడు జిల్లా అధికారులు నిర్వహించారు.2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చ్ వరకు మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో చేపట్టిన వివిధ పనులపై అధికారుల సమక్షంలో పూర్తి సమాచారంతో నివేదికను చదివి వినిపించారు.ఇందులో మొత్తం గ్రామాలలో జరిగిన రికవరీ డబ్బులు రూ..92 వేల 4 వందల 28 అయ్యాయని జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వర్ రావు, అడిశనల్ పిడి బాల్ రాజ్ తెలిపారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీల మాస్టర్లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం,కొలతలో తేడాలు,మాస్టర్లలో కూలీల సంతకాలు లేకుండా వేతనాలు చెల్లింపులు,చనిపోయిన వ్యక్తుల పేర్లు మీద కూడా చెల్లింపులు పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాలపై మండలంలోని 92 వేల రూ..రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, రాయికోడ్ పీఆర్ఎఈ దేవయ్య , ఎంపీడీవో ఎంఎం షరీఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, మండల కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షుడు బాసిత్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్, మాజీ ఎంపిటిసి శశికుమార్ పటేల్,

## మూడు రోజులపాటు భారీ వర్షం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు ప్రజలు సురక్షితంగా ఉండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలి అని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో వచ్చే మూడు రోజులపాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు అత్యవసరం ఉంటే బయటకు రావాలి, లేదంటే ఇంట్లోనే ఉండాలి అని ఆయన అన్నారు. అత్యవసర సర్వీసులకు సంబంధించిన, నంబర్లు దగ్గర ఉంచుకోవాలి,పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి, నియోజకవర్గం పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా, ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.మండల స్థాయిలో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, రెవిన్యూ ,పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి , మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ఎఫ్ ,బృందాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

## అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు.

**చేర్యాల మేజర్ న్యూస్..**



చేర్యాల మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకను ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో బుధవారం కనులపండువగా ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు.వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లవారు ఝామునుండే స్వామి వారి మూల విరాటుకు నెయ్యి, పంచామృతాభిషేకం నిర్వహించి, స్వామి వారికి ఎంతో వైభోపేతంగా మహా పంచామృత అభిషేకాలతో పాటు గణపతి హెూమం, విశేషపుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించి లక్ష పుష్పార్చన మహా మంగళహారతి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించగా అందరిని ఆలరించాయి. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్ధ ప్రసాదలతో పాటు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.

# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

**పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించండి.. హెచ్ఇఎల్ ఈడీని కోరిన ఎమ్మెల్యే**



**రామచంద్రపురం మేజర్ న్యూస్**
అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పిస్తే నిరుద్యోగ సమస్యతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని.. అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ సెప్టెంబర్ 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని.. భవన నిర్మాణం కోసం సి ఎస్ ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. దీంతోపాటు ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియాలో గల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని కోరారు. త్వరలోనే సంస్థ ఉన్నత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బిహెచ్ఈఎల్ ఏజిఎం సురన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నాలా చెరువు కచూర్ రావు**



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
వివిధ మండలాలలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నాలా చెరువు కచూర్ రావు సూచించారు మరో రెండు రోజుల పాటు మారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు వంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని వారు సూచించారు

## విద్యార్థులకు యూనిఫామ్స్,షూస్ పంపిణీ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన మునిపల్లి లోని ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల లోని 450మంది విద్యార్థుల కు బుధవారం నాడు రాయికోడ్, మునిపల్లి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి తన స్వంత ఖర్చుతో ఉచితంగా యూనిఫామ్స్,షూస్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, కుమార్ ,వీరభద్రేశ్వర ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదర్ నాథ్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు ఏ. ప్రభాకర్, మునిపల్లి మండల నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లను తొలగించాలి

**జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి**

**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బోగస్ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని కోరుతూ జిన్నారం తాసిల్దార్ దేవదాసు జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి జిన్నారం తాసిల్దార్ కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మినీ ఇండియా గా పేరుగాంచిన బొల్లారం పారిశ్రామికవాడలో పొట్ట కుటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మిక కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు. కాగా పలు అపార్ట్మెంట్లలో నివసించే కార్మికులకు సంబంధించి పెద్ద సంఖ్యలో బోగస్ ఓట్లు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఒకే ఓటు హక్కును వినియోగించుకునేలా దొంగ ఓట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## భావి తరాల మనుగడకు మొక్కలు నాటాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై అధికారులు సిబ్బందితో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువు ను భావితరాలకు అందించేందుకు మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బి.కిషన్ , మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ వో నర్సింలు, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది మహేందర్, తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లు ఇవ్వాలి

**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి**

**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లను ప్రతి గృహానికి,కుటుంబానికి ఇవ్వాలని 17వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం ఆయన బొల్లారంలో మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి ఉచితంగా నల్ల కలెక్షన్లను ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దాదాపు 75 శాతం కలెక్షన్లను ఇచ్చారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో 25% శాతం పేదవారు తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు, ఇంటి నంబర్లు ఉన్న మిషన్ భగీరథ కలెక్షన్లు ఇవ్వకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు పేద కుటుంబాలకు తక్షణమే నల్ల కలెక్షన్లను ఇవ్వాలని లేని పక్షంలో పేదల పక్షాన పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## ఏకధాటిగా వర్షం

**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం,గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీలలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఆకాశం ఒక్కసారిగా మేఘావృతంగా మారి దాదాపు గంటసేపు ఏకధాటిగా వర్షం పడింది. ఉదయం నుంచి వాతావరణంలో పలు మార్పులు ఎండ వేడిమి, వర్షం తో అల్లాడిన మున్సిపాలిటీ ప్రజలు సాయంత్రం మారిన వాతావరణంతో చల్లబడి వర్షం పడడంతో ఊపిరి పీల్చుకున్నారు.భారీ వర్షంతో రహదారులు లోతట్టు ప్రాంతాలు పలు కాలనీలు జలమయంగా మారాయి.భారీ వర్షానికి జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. అరగంటసేపు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పారిశ్రామిక వాడల్లో కురిసిన వర్షానికి పలు పరిశ్రమలు రసాయన వ్యర్థ జలాలను పరిశ్రమల యాజమాన్యాలు బహిరంగంగా విచ్చలవిడిగా విడుదల చేశాయి.

## విస్తృతంగా తనిఖీ

**మెదక్ మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన కౌడిపల్లి బస్టాండ్ ఆవరణ పరిసర ప్రాంతాలలో బుధవారం కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందం పర్యవేక్షణలో జాగిలాలతో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలలో భాగంగా తనిఖీలు నిర్వహించమన్నారు. తనిఖీ ప్రదేశాలలో మాదగద్రవ్యాల ఎలాంటి అక్రమ రవాణా గాని వినియోగంగాని జరిగినట్లయితే వరకు గుర్తించే ఆస్కారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అతి భారీ వర్ష సూచన.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**
వట్టిపల్లి మండలప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులుసమావేశము ఏర్పాటు చేసినారు. భారీ ,అతి భారీ వర్షాల కారణంగా ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో ,ఎంపీడీవో అంజయ్య వివరాలు తెలిపినారు. .14- 15బి 16 బి17 తేదీలలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా, విపరీతమైన వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. కార్యదర్శులు గ్రామాలలోనే ఉండాలన్నారు. కుంటలు, చెరువులు తెగిపోయినచో వెంటనే మండల కార్యాలయమునకు గాని, జిల్లా కలెక్టర్ కార్యాలయం నకు గాని, సమాచారము ఇవ్వవలెను. పాత ఇళ్లలో ప్రజలను నివాసము ఉండనీయరాదు. గ్రామాలలో దోమలు, ఈగలు ప్రబలకుండా, బ్లీచింగ్ పౌడర్, లైమ్ వాటర్ వాడాలి. మిషన్ ద్వారా పొగ కొట్టాలని తెలిపినారు. అనవసరంగా ప్రజలు బయటకు వెళ్ళరాదని తెలిపినారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అంజయ్య, ఎంపిఓ కాజా నసిరుద్దీన్ ,అన్ని గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యమా అధికారుల భద్రత శూన్యమా?

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13.మేజర్ న్యూస్.



జరాసంఘం మండలంలో గ్యాస్ లీక్‌తో మహిళ మృతి ఘటన మరువక ముందే, గుమ్మడిదల మండలంలోని వీరారెడ్డిపల్లిలో మంగళవారం రాత్రి మరో గ్యాస్ ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ కావడంతో సంగీత అనే మహిళ చీరకు నిప్పంటుకుంది. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన భర్త భూపాల్ కూడా గాయపడ్డాడు. సమయ స్ఫూర్తి ప్రదర్శించిన కుమారుడు యశ్వంత్ వెంటనే సిలిండర్ వాల్వ్ మూయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, ముగ్గురికీ స్వల్ప గాయాలు కాగా, వారిని వెంటనే తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇటీవలి కాలంలో వరుసగా జరుగుతున్న గ్యాస్ లీక్ ఘటనలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీలు సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి....

మద్దూరు/మేజర్ న్యూస్....

రైతులకు యూరియా ఎరువులు అందుబాటులో ఉంచాలని బిఆర్ఎస్ దూల్మిట్ట మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరిపడ కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు సరిపడా ఎరువులు అందించక అరకొర వసతిగా యూరియా అందిస్తూ రైతులను అరి గోసపెడుతుందని అన్నారు. అరకొర వసతిగా అందించే యూరియాకు వివిధ ఆంక్షలు విధిస్తూ కొర్రీలు పెట్టడం సరికాదన్నారు. మండలంలో రైతుల సాగు చేస్తున్న సాగు వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలన్నారు. లేనియెడల రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ప్రజల కోసం ఆధునిక సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన

### 10 కోట్ల రూపాయలతో 33/11 కెవి పనులకు శంకుస్థాపన చేసిన... ఎమ్మెల్యే

పటాన్ చేరు మేజర్ న్యూస్

పోచారం, పటాన్ చేరు,సింఫనీ కాలనీల పరిధిలో 10 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ, పనులకు బుధవారం స్థానిక, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.పటాన్ చేరు డివిజన్ పరిధిలోని సింపని కాలనీలో 6 కోట్ల 50 లక్షల, రూపాయలతో నిర్మించ తలపెట్టిన, 33/11 కెవి ఇండోర్ సబ్‌స్టేషన్, 3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన, సబ్ స్టేషన్ పనులకు, ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా పెరుగుతున్న, జనాభాకు, అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు, నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, యాదగిరి యాదవ్ ,నరసింహారెడ్డి, ట్రాన్స్కో, డిఈ భాస్కర రావు, ఏడి సంజయ్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం




దుబ్బాక మేజర్ న్యూస్:

దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో మై భారత్ (భారత యువజన యువజన వ్యవహారాల శాఖ )ఐ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఏక్ పేడ్ మా కే నామ్ అంటే అమ్మ పేరుతో ఒక మొక్క అనే మెగా క్యాంపెయిన్‌లో భాగంగాఅమ్మ పేరున మొక్కలు నాటుదాం అనే కార్యక్రమానికి శ్రీకారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి మై భారత్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ యువజన బాధ్యులు జోగు సాగర్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ పట్టణ యువజన సంఘాలు మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు. అమ్మ పేరున మొక్కలు నాటుదాం పర్యావరణం రక్షిద్దాం మని వారు అన్నారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పేర్కొన్నారు. మంచి వాతావరణం మంచి గాలి కోసం మొక్కలు పెంచాలని వారు తెలిపారు. భావితరాల కోసం మంచి వాతావరణాన్ని కల్పించడం కోసం మొక్కలను సంరక్షణ కోసం కృషి చేద్దామని వారు అన్నారు. ఆరోగ్యమంతమైన సమాజం ఉండాలంటే మనం పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని వారు కోరారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఒక నినాదాన్ని ప్రకటిస్తున్నాం ఇంటికో చెట్టు ఊరంతవనం అని నినాదాన్ని ముందుకు తీసుకుపోదామని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసు జాంబవ యూత్ సభ్యులు సాగర్ మహారాజ్ రాజు బాబు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



### కలెక్టర్ అధ్యక్షతన సిఎస్ఆర్ కమిటీ సమావేశం.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....

జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు సేకరించాలని ,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు.గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు ఎంత మేరకు ఖర్చు చేశాయి ,అన్న వివరాలు అందజేయాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా సిఎస్ఆర్ నిధులు ఎన్ని నిధులు మిగిలి ఉన్నాయో సేకరించి, విద్య, వైద్య ఆరోగ్య వంటి అవసరమైన విభాగాలకు కేటాయించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ , %జూ=% క్లస్టర్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సిఎస్ ఆర్ నిధులతో జరుగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను , సి ఎస్ ఆర్ నిధులు వినియోగిస్తున్న శాఖల నుంచి సేకరించేందుకు జిల్లా ప్రణాళిక అధికారికి ఆదేశాలు ఇచ్చారు. విద్యాశాఖలో సిఎస్ఆర్ నిధులతో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా విద్యాధికారి అందజేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా వైద్యాధికారి అందించాలి. సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టే అర్హత కలిగిన కంపెనీల వివరాలు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే సిఎస్ఆర్ నిధుల వివరాలు సేకరించాలని సిఎస్ఆర్ కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, అవసరమైతే సంబంధిత శాఖలకు స్వాధీనపరచాలని సూచించారు.అలాగే, జిల్లాలో అవసరమున్న పనులను గుర్తించి, వాటి వివరాలను సిఎస్ఆర్ కమిటీకి నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలను ఈ ఈ సోషల్ వెల్ఫేర్ , సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులు తనిఖీ చేయాలన్నారు. తదుపరి సమావేశానికి సిఎస్ఆర్ నిధులకు సంబంధించిన సమగ్రంగా వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , సి పి ఓ . బాలశౌరి, డి ఏ ఓ వెంకటేశ్వర్లు , డి ఐ ఈ ఓ గోవిందరావు , డి ఏం %డ%హెచ్ ఓ ,నాగ నిర్మల ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

# భారీవర్ష సూచనలు నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్ మాధురి , నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్, ఉమా హారతి , జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించి ,వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య దిశా నిర్దేశం చేశారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు.జిల్లాలో ఒకేసారి వర్షం కురిసే అవకాశం లేదని , అయితే అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ,సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు , చెరువులు వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని ,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు . రెవిన్యూ,పోలీస్, అధికారులు వాగుల వద్ద ఉంది ఎప్పటికప్పుడు నీటి ఉధృతిని పరిశీలించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి వరద నీరు వచ్చే అవకాశంవున్న ప్రాంతాలనుగుర్తించాలని అన్నారు .వర్షాలకు కూలిపోయే అవకాశం వున్న పాత ఇండ్లు ముందుగానే గుర్తించాలని వారికి ముందుగానే పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే బృందాలను సిద్ధంగా ఉంచాలని , విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ,విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తీగల సమీపంలో ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు .వర్షాలకు దెబ్బతిన్న రహదారులనుండి వెంటనే ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయాలి. మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పటాన్ చెరు నియోజకవర్గం పరిధి, హెచ్ఎండిఏ పరిధిలోని కాలనీలలో పర్యటించి లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయకచర్యలు చేపట్టాలని ఆదేశించారు . జాతీయ రహదారులు, ఓ ఆర్ ఆర్ , ఇంటర్నల్ రోడ్లలో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు . గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కారణంగా ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ఉండే విధంగా,కాచి వడ పోసిన నీరు తాగాలని టామ్ టామ్ ద్వారా తెలియచేయాలని అన్నారు. సింగూరు జలాశయం గేట్లు తెరువనున్న నేపథ్యంలో దిగువన ఉన్న గ్రామాలను అధికారులు అప్రమత్తం చేయాలని ఆదేశించారు.వరద నీటి ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలనీ అధికారులను ఆదేశించారు.రాత్రి వేళల్లో ప్రత్యేక కాపలా సిబ్బందిని నియమించి పహారా ఏర్పాటు చేయాలన్నారు . విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, పురపాలక శాఖ , తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, నేడు గురువారం (ఆగస్టు 14) జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఐఈఓ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వీడియో సమీక్ష సమావేశం లో పంచాయతీరాజ్,రెవెన్యూ ,ఇరిగేషన్ ,విద్యుత్ శాఖ , ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు .

# ఇన్సులేటర్ లో కాల్చి వేయబడిన గంజాయి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 2019, 2022, 2023, 2024 మరియు 2025 సంవత్సరాలలో నమోదైన 30 కేసులలో పట్టుకున్న గంజాయిని పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో బుధవారం రోజున గంజాయి డిస్ట్రయ్ కమిటీ మెంబర్లు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి యం. రవీందర్ రెడ్డి సమక్షంలో 21.017 కిలో గ్రామ్స్ గంజాయిని చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ శివారులో ఉన్న ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వేస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్లో ఇన్సులేటర్ లో కాల్చి వేసినట్లు సిపి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై జిల్లాలో ప్రత్యేక టీమ్స్ తో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక డాగ్స్ తో బ్లాక్ స్పాట్స్ వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే కుటుంబాలు మరియు జీవితాలు నాశనం అవుతాయని తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారో ఒక కన్నేసి పెట్టాలని సూచించారు. ఆన్లైన్లో ఇంటికి ఏవైనా పార్సల్స్ వస్తే తల్లిదండ్రులు వాటిపై నిఘా ఉంచాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ మొగిలి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, రాజేష్, టూ టౌన్ ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ, బెజ్జంకి ఎస్ఐ సౌజన్య, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మునిపల్లి ప్రాథమిక పాఠశాల, మునిపల్లి హరిజన వాడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ స్వంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్య లభిస్తుందని, ప్రాథమిక స్థాయిలో చదువుల కోసం పిల్లలని ప్రైవేట్ కి పంపకుండా అన్ని అర్హతలుగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్న ప్రభుత్వ బడులకి పిల్లలని పంపాలని తెలిపారు.ప్రస్తుతం విద్యాశాఖ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండడంతో , రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ బడులకి ఉచిత విద్యుత్తు తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ బడులకి కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతుల కల్పిస్తున్నారని, పిల్లల చదువులకోసం తల్లిదండ్రులు ఆర్థిక భారంతో చితికిపోవద్దని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రోత్సాహంతో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి ప్రయివేటు విద్యార్థుల మాదిరి స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు షూ అందిస్తున్నామని, ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో దామోదర నర్సింహ సహకారంతో అతి త్వరలోనే నాలుగున్నర కోట్ల రూపాయలతో అన్ని హంగులతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని కూడా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుపుతూ, పాఠశాలకి సంబందించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకి స్పోర్ట్స్ యూనిఫామ్, షూ అందించడం చాలా అభినందనీయమని కొనియాడారు..ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే మండలంలోని ఉపాధ్యాయులకి ఎఫ్ ఎల్ ఎన్, కంప్యూటర్ ఆధారిత తరగతులపై ప్రత్యేక శిక్షణ అందించని మునిపల్లి పాఠశాలకు త్వరలోనే కంప్యూటర్ లు వస్తున్నాయని కాబట్టి ప్రభుత్వ బడులలోనే పిల్లలని చదివించాలని కోరారు. అనంతరం పాఠశాల తరపున దాతలకి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, మండల విద్యాధికారి భీమ్ సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, నాగభూషణం నాయకులు బాలాజీ నర్సింలు, వినాయకుమార్, నవీన్, ప్రశాంత్, భీమన్న, కేదరనాథ్, ప్రభాకర్, ప్రభుదాస్,నరేష్,మహేష్,విఠల్ రెడ్డి, ఎల్లగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, బుష్రావిద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ ను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్ట్ లోకి ఎంత మొత్తంలో నీరు నిల్వ అయ్యిందని అధికారులతో కలిసి బుధవారం నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి శంకర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ శ్రీను పాటిల్ జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్ పురుషోత్త%శీ% కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవం

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**




బివి రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్దశంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ (1892%-%1972) జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్. కె. లక్ష్మీ ప్రసాద్ లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ, డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథ్ ఒక దార్శనిక లైబ్రేరియన్, గణిత శాస్త్రజ్ఞుడు మరియు విద్యావేత్త, ఆయన లైబ్రరీ సైన్స్ యొక్క ఐదు నియమాలను మరియు కోలన్ వర్గీకరణ వ్యవస్థను రూపొందించారని అన్నారు భారతదేశంలో గ్రంథాలయాల పెరుగుదల మరియు ఆధునీకరణకు బాగా ఉపయోగపడినదని చెప్పారు. విద్యార్థులు మంచి పుస్తకాలు, జర్నల్స్ చదవాలని వాటి ద్వారా మంచి విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తద్వారా తాము ఎన్నుకున్న రంగాలలో ముందుకు రావాలంటే పుస్తకం ఒక్కటే మార్గం చూపిస్తుందని చెప్పారు. ప్రస్తుత జీవన విధానంలో నిరంతర పఠనం అవసరమని తద్వారా మారుతున్న కాల పరిస్థితులకు అనుకూలంగా మారేందుకు విద్యా మంచి మార్గం చూపిస్తుందని చెప్పారు. లైబ్రరీలు విద్యార్థులకు విద్యా బండాగారాలని విద్యార్థుల సర్వతో ముఖాభివృధికి తీర్చిదిద్దేందుకు తమ కళాశాలకు మంచి గ్రంథ పాలకులు ఉన్నారని వారి సేవలు చిరస్మరణీయమానినీయమైనవని మంచిగా ఉపయోగించుకొని విద్యార్థులు ముందుకు సాగాలనిచెప్పారు. పఠన అలవాట్లను ప్రోత్సహించడం, జ్ఞానాన్ని కాపాడుకోవడం మరియు అభ్యాసం, పరిశోధన మరియు సాంస్కృతిక అభివృద్ధి కోసం సమాచారాన్ని పొందడంలో లైబ్రేరియన్ల అమూల్యమైన సహకారాన్ని తెలియపరిచారు. ఈ సందర్భంగా శ్రీ గురజాడ అప్పారావు గారు చెప్పిన "మతములన్నియు మాసిపోవును జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును" కందుకూరి వీరేశలింగం చిరిగిన చొక్క నైనా తోడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో" అన్న మంచి మాటలను గుర్తు చేశారు.సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ ఎస్.కృష్ణారావు గారు మాట్లాడుతూ విద్యార్థులు స్టాండర్డ్ పుస్తకాలు చదవాలని అప్పుడే మంచి జ్ఞానాన్ని పొందుతారని చెప్పారు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్.సంజీవ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు పద్మభూషణ్ బి వి రాజు గారు బెనారస్ విశ్వవిద్యాలయంలో చదివిన వారని మరియు పద్మశ్రీ ఎస్ ర్ రంగనాధన్ గారు బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేశారని వారి స్ఫూర్తిని విద్యార్థులు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలోకళాశాల మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, సురేష్, గార్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

# పారిశుద్ధ కార్మికులకు దుస్తువులు మరియు పట్టు చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.పి సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు ఐడి కార్డులు దుస్తువులు మరియు పట్టు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పట్టణం పరిశు భ్రంగా ఉండడానికి ముక్య కారణం పారిశుద్ధ కార్మికులది ముఖ్యపాత్ర అని ఎమ్మెల్యే అన్నారు పారిశుద్ధ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో శ్రమించి పట్టణ పరిశుద్ధాత్మ కై అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని నేను ఎంతో గాను అభినందిస్తున్నానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు పారిశుద్ధ కార్మికుల వేతనాలు కూడా పెంచుతామని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మేనేజర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ కౌన్సిలర్లు హనుమా%శీ%న్లు, మాజీద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ అలీ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి ముంతాసేట్ మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బందులు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# తిరంగా యాత్రలో భాగంగా సర్దార్ పటేల్ విగ్రహానికి నివాళి

**సంగారెడ్డి, ఆగస్టు 13:మేజర్ న్యూస్.**

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా యాత్రలో భాగంగా, సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కోర్టు వద్ద సర్దార్ వల్లభభాయి పటేల్ విగ్రహాన్ని శుభ్రపరచి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షుడు దోమల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశ స్వతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను యువత స్మరించుకోవాలి. వారి మార్గదర్శకత్వంలోనే దేశ అభివృద్ధి సాధ్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్, కసినివాసు ద్వారకా రవి, శివంగుల నాగరాజ్, ద్వారక శివ, అజయ్, రవీందర్, లింగమూర్తి, గోవింద్ బాబా చారి, కులకర్ణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నుంచి బడంపేట వరకు మహా పాదయాత్ర

**జహీరాబాద్, ఆగస్టు 13:మేజర్ న్యూస్.**

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణార్థం వీరశైవ లింగాయత్ జహీరాబాద్ తాలూకా సమాజం మరియు పట్టణ సమాజం ఆధ్వర్యంలో మూడవ మహా పాదయాత్రను నిర్వహిస్తున్నారు. సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గద్దిగా రాజు తెలిపారు.ఈ పాదయాత్ర జహీరాబాద్‌లోని రాచన్న స్వామి దేవాలయం నుండి బడంపేట రాచన్న స్వామి దేవాలయం వరకు జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆగూర్ శివరాజ్, జిల్లా సలహాదారు అనిమిశెట్టి జయప్రకాష్, కోశాధికారి అమ్రాది రాచన్న, బిక్కునూరు సురేష్, దేశెట్టి శేఖర్, బసవరాజ్, అంజప్ప, తాలూకా యూత్ అధ్యక్షులు సిద్దాపురం అరుణ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బండి శ్రీనివాస్, రాష్ట్రీయ బసవదల్ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా మహిళ కార్యనిర్వాహక అధ్యక్షురాలు అమ్మిశెట్టి అన్నపూర్ణ, ఉపాధ్యక్షులు నర్మదా, కవిత, సావిత్రి, చంద్రకళ, కళావతి తదితరులు పాల్గొంటారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను పరిష్కరించాలి....




**నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్**

పెండింగ్ లో ఉన్న పలు కేసులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులను సమర్థవంతంగా పరిష్కరించాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు బుధవారం నర్సాపూర్ పోలీస్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ రికార్డులను కేసు డైరీలను హిస్టరీ షీట్స్ పెండింగ్ కేసులను పరిశీలించారు ఈ సందర్భంగా డీఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాత్రి వేళలో పెట్రోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని 100/ 112 ప్రజల నుండి వచ్చిన కాల్స్ ను వెంటనే స్పందించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్రమ రవాణా మాదకద్రవ్యాలను అరికట్టాలని సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని అదేవిధంగా ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితులు చేసిన ఫిర్యాదులపై మర్యాదగా సమయోచిత విచారణ జరపాలన్నారు ఈ కార్యక్రమంలో సీఐ జాన్ రెడ్డి ఎస్సై బి లింగం రైటర్ సురేష్ సిబ్బంది కవిత ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు

# సంఘాల్లో లేని మహిళల సభ్యులను సంఘాల్లో చేర్పించాలి

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**




సంఘాలలో లేని మహిళలు సభ్యులను డ్వాక సంఘాలలో చేర్పించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో సంఘాల్లో లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలన డిపిఎం మల్లేశం అన్నారు. బుధవారం ఈ సందర్భంగా మండల సమైక్య ప్రత్యేక సమావేశం మండల సమైక్య కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సంఘంలో మిగిలిపోయిన సభ్యులందరినీ సంఘాలలో చేర్పించాలని 60 సంవత్సరాలు దాటిన మహిళలను వయోవృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు. 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని, వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పై అంశాలపై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంగమేశ్వర్, గ్రామ సంఘాల అధ్యక్షురాలు, ఆయా గ్రామ సంఘాల వివో ఏలు, సీసీలు దేవి సింగ్, రవీందర్, ప్రవీణ, ఆంజనేయులు, భాగ్య ,అకౌంటెంట్ కొండి మల్లేశం, ఆపరేటర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే పై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పై మంగళవారం హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని నారాయణఖేడ్ బీఆర్ఎస్వీ డివిజన్ నాయకులు చింటూ నరేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే గుండాల రాజ్యం రౌడీల రాజ్యం అని మండిపడ్డారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పాలన సాగించాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికలు ప్రజలు గుణపాఠం చెప్తారని వారు అన్నారు